వారఫలితాలు

1953 జూన్ 14 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 20 వ తేదీ శనివారంవరకు

గ్రహస్థితి: మేషంలో శుక్రుడు, వృషభంలో గురువు. జూన్నుకు 14 వ తేదీవరకు వృషభంలో 15 వ తేదీనుంచి మిథునంలో, మిథునంలో కుజ, బుధులు కర్కాటకంలో కేతువు, కన్యలో శని, మకరంలో రాహువు, చంద్రుడు కర్కాటక, సింహ, కన్యలలో.

* * *

బంగారుదర 17, 18 తేదీలలో కొద్దిగా తగ్గగల సూచన లున్నవి

వేకువజామ సూచన. ఎప్పు డరలు వారం చివర చురుకుగా పెరుగుతవి.

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక, 1 పా]

ఈ వారం గ్రహబలం యెక్కువ అనుకూలంగా వుండి శ్రమతక్క నవసరంలేకుండా మీ ఆశయాలు సంపూర్ణంగా ఫలించే అవకాశాలు పూర్తిగా వున్నవి మనుష్య ప్రయత్నం అవసరంలేకుండా కావలసిన అన్నిహంగులూ సమకూడతవి పదిమందిలో మాట ఎలుకు బడి సాగుతుంది వృత్తి, ఉద్యోగాలలో ఇంత వరకు వుంటూవచ్చిన ప్రతికూల లక్షణాలు మారిపోతవి. సుఖ సంతోషకార్యాలు నెరవేరుతవి. స్థిరాస్తి, వస్తువాహనాభివృద్ధి ప్రయత్నాలు నెరవేరుతవి. ఆరోగ్య విషయంలో మాత్రం కొంత జాగ్రత్త కలిగి వుండడం అవసరం 17, 18 తేదీలలో అతికాదుపుల్ల అనుకూలత, కొద్ది ఆరోగ్యం, జయం.

వృషభం : [కృత్తిక 2 3 4 పా రోహిణి మృగశిర 1, 2 పా]

ఆకస్మాత్తుగా కొన్ని వివాదాలు. వ్యవహారాలు తలయెత్తి చికాకు కలిగిస్తవి. వీటివల్ల ఆరోగ్యం యేర్పడడమే కాకుండా, అనవసరమైన ఖర్చు కూడా పైన పడుతుంది ఈ వారంలో తీర్థ యాత్రలవంటి కార్యాలు నెరవేరుతవి. ఆ సంబంధంలోనే అనుకోని అంచనాలను మించిన ఖర్చు ఎన్ను జరుగుతవి. స్థిరాస్తి మూలంగా లాభం కలుగుతుంది వృత్తి, వ్యాపారాలలో క్రొత్త పనుల్లో సంబంధం, అభివృద్ధి కరమైన మార్పులు వస్తవి లాటరి, పెట్టుబడి లేకుండా వుండే ప్రయత్నాలలో ఆదివారం ప్రోత్సాహకరమైన సూచనలు కనబడుతవి 19, 20 తేదీలలో గౌరవవృద్ధి, స్త్రీల వల్ల చికాకులు, అసాధ్యమైన ఆలోచనలు

మిథునం : [మృగశిర, 3 4, పా ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా]

తలచినవని సాధింపగలుగుతాయి. మీ ఆలోచనలు కార్యరూపం పొందుతవి పెద్ద మొత్తంగా డబ్బు లాభిస్తుంది ఇంట్లో శుభములు మొదలైన స్థిరాస్తిని అభివృద్ధి చేసుకొనడం, వానివల్ల సౌఖ్యపరిణామాలు అనుభవించడం కూడా జరుగుతుంది వృత్తి వ్యాపారాలలో పాటివాసు కొందరు పంచించడానికి ప్రయత్నం చేస్తారు కాని, ఆ ప్రయత్నాలు సఫలం కావు; ఉద్యోగంలో మంచి పెరుగుదల వస్తుంది కుటుంబంలో కొంత అశాంతి కలుగుతుంది. ఒకరొకరి మధ్య మనసులు కలియక చికాకులు యేర్పడుతవి. దానివల్ల నష్టంకన్నా, లోకంలో తేలికమాట వస్తుంది. 14, 15 తేదీలలో పనులలో ఆలస్యం; అందిన ఫలితాన్ని అనుభవించడానికి అవకాశం.

కర్కాటకం : [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష]

సౌఖ్యం అనుభవిస్తూ వుంటూ కూడా, అసంతృప్తిని కనబడుస్తారు ఎంతటి లాభం, విజయం లభించినా, అది చాలా కొద్దే అనే చింత మిమ్ములను ఆవరిస్తుంది. దీనివల్ల మీ విషయమై ఇతరులు పొందే తృప్తి ఆనందాలు మీకు పొందలేకు అది కేవలం గ్రహబలమే అవాలి. వ్యవహారాలలో, వృత్తి వ్యాపారాలలో ఇంతకుముందు తలయెత్తిన చిక్కులు, పేచీలు తీరిపోయి, లాభం, విజయం కలుగుతవి. ఉద్యోగంలో ఉన్నతి, స్థానం మార్పు కూడా రావచ్చు. ఇతరుల శ్రమ మీకు కీర్తిని ఇస్తుంది కుటుంబంలో శుభకార్యాలు నెరవేరుతవి. 18, 19, 20 తేదీలలో ప్రయాణాలు, స్థిరాస్తి లాభం; సాధు, సత్పురుషుల సాంగత్యం.

సింహం : [మఘ, పుబ్బ, ఉత్తర 1 పా]

ఈ వారం యోగదాయకమైనదే కాని, మధ్యమధ్య స్వల్పమైన చికాకులమూలంగా మనశ్శాంతి చెడుతుంది. మీకు ఉపకారం చేయబోయినదోడ పరిస్థితులు మీకు ఎదురు తిరుగుతవి అందువల్ల వీలైనంతవరకు వెనుకముందులు చూచుకొని వ్యవహరించడం మంచిది వృత్తి, ఉద్యోగాలలో కృప్తికరమైన అభివృద్ధి మార్పులు వస్తవి. ఇంతకు ముందున్న దానికన్నా శ్రమతగ్గుతుంది గౌరవం, ధనాదాయం పెరుగుతవి వారం మొదటి రెండు మూడు రోజులలో పుణ్యకార్యాలు నెరవేరుతవి. వారం మధ్య భాగంలో లౌకిక వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది 18, 19 తేదీలలో ఆసౌఖ్యం. మితిమీరిన ఖర్చులు; వివాదాలు

కన్య : [ఉత్తర 2, 3, 4. పా. హస్త, చిత్త 1, 2 పా]

విలాస సుఖాలకు, వినోదాలకు యిది కాలంకాదు. అంతమాత్రం చేత యిది చెడ్డ కాలం అనడానికి వీలులేదు శ్రమ అనుభవించి, ఖర్చులు భరించి, కొంతవరకు ఇతరుల అసంతృప్తిని కూడా మోసి, కుటుంబాభివృద్ధి కార్యాలు నెరవేర్చడం జరుగుతుంది స్థిరాస్తి వస్తువాహనాలు అభివృద్ధి చేస్తారు. వ్యాపార, వృత్తులలో కొందరు చికాకులు లేవదీస్తారు కొద్దిగా నష్టం, శ్రమ కూడా యేర్పడవచ్చు కాని, వాటినన్నిటిని అతిక్రమించి హోదా అధికారాలలో మరొక అడుగు ముందుకు వేస్తారు ఇద్దరు ప్రజ్ఞావంతులైన ఆప్తుల వ్యవహార విషయాలలో సాయం చేస్తారు 17, 18 తేదీలలో పిల్లలకు ఆనారోగ్యం, దైవ కార్యాలకై ఖర్చులు.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా]

మీ మనోనిబ్బరాన్ని పరీక్షచేసే కాలమిది. డబ్బు రాబడి ఒకనాడు చాలా ప్రోత్సాహకరంగాను, ఒకనాడు చాలా నిరుత్సాహకరంగాను వుంటున్నా. మొత్తంమీద డబ్బు యిబ్బంది లేకుండానే వారం గడిచిపోతుంది. కుటుంబంలో శాంతి, సౌఖ్యాలు తక్కువ. వారం ఆరంభంలో శుభ, సంతోషకార్యాలు నెరవేర్చగలుగుతారు. వ్యవహార సందర్భాలలో అనుకూలత కలుగుతుంది స్థిరాస్తి వృద్ధిచేయగలరు వారం చివరరోజులలో ఉత్సాహతీక్షయంతో మోసపోయి నష్టపడడం, జబ్బున పడడం జరిగే సూచనలున్నవి కాబట్టి జాగ్రత్తగా వుండండి 17, 18 తేదీలలో పుణ్యకార్యాలు, సంఘగౌరవం; వ్యవహార జయం.

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ]

ఆలోచనలేని అల్పులమాటలు విని వృథాగా వ్యవహారాలు కొని తెచ్చుకోవద్దు ఎందులో ఓర్పుకే ప్రధానంగా చేయకోని, శ్రమ, నష్టం కలిగించుకోవడానికి ప్రేరేపించే వారం ఎక్కువ. ఈ వారం డబ్బు రాబడి తృప్తికరంగానే వుంటుంది. హోదా, గౌరవాల అభివృద్ధికై చేసే ప్రయత్నాలు అంత తొందరగా నెరవేరవు దేహారోగ్యం బాగుండదు వారం రెండవ భాగంలో అతికాదుపుల ఆనుకూలత కలుగుతుంది ఆప్తుల మూలకమైన చింత మనస్సును దాడిస్తుంది సౌమ్యర అవలంబించండి తొందరపాటువద్దు ఇందువల్ల వృత్తి వ్యాపారాలలో చిక్కులు తగ్గుతవి 14, 15, 16 తేదీలలో త్రిప్పట, అవమానం, నిరుపయోగమైన ఖర్చులు

ధనుస్సు : [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 వ పా]

మనశ్శాంతి తక్కువ ఆరోగ్యంకూడా సరిగా వుండదు వృత్తి, వ్యాపారంలో మీకు ఆశపెట్టుకున్నంత పెద్ద ఫలితం ఈ వారం కనబడదు క్రమకు తగిన ఫలితం రాదు ఆదాయాన్ని మించిన పెద్ద ఖర్చులు వచ్చి ఎదురవుతవి. వ్యవహార విషయాలలో ఈ వారం అంత ప్రోత్సాహం కనబడదు వారం మధ్యలో ఆప్తులుగా వుండేవారితో తప్పనివరి అన్నట్లుగా కొన్ని వివాదాలు ఏర్పడుతవి నగలు, వాహనాలు మొదలైన వాటిని వృద్ధి చేయడానికి యిది ఎక్కువ అనుకూల కాలం కాదు బంధువుల సంబంధమైన శుభ సంతోష కార్యాలలో వాస్తవానికి డబ్బు ఖర్చు చేస్తారు 18, 19, 20 తేదీలలో వృత్తిలో చిక్కులు. ధైర్యం తగ్గడం; పెట్టే చాకిరీ

మకరం : [ఉత్తరాషాఢ 2, 3, 4. పా శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా]

ఈ వారం గ్రహబలం అనుకూలంగాలేదు అన్ని దిక్కులా ప్రతికూల లక్షణాలే కనబడుతవి లోగడ చేసిన కొన్ని వ్యవహారాలలో వివాదాలేగి, చివరకు ఒక మాటిరిగా వచ్చుదాటు అయిపోతవి, డబ్బు విషయంలో ఈ వారం చాలా అసంతృప్తికరంగా వుంటుంది చేతికి రావలసిన డబ్బురాదు ఖర్చులు ఎక్కువగా వచ్చివపడతవి చాలా చిక్కు పరిస్థితి ఏర్పడినప్పుడు ఒక అప్తుడు కొంత సాయం చేస్తాడు పిల్లల అభికార్యాలు అనుకోనంతంగా నెరవేరవు స్థిరాస్తి వ్యవహారాలు సీదా సన్నదాలుకు వస్తవి ఉద్యోగ వ్యాపారాలలో స్థానం మార్పులు వస్తవి వీటిలో కొంతకాలం తర్వాత లాభిస్తుంది 17 18 తేదీలలో అసౌఖ్యం, ప్రయాణాలకు విఘ్నాలు విషప్రాణుల భయం.

కుంభం : [దనిష్ఠ 3, 4, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా]

ఆర్థ, విద్యాసం, మనశ్శాంతి ఎక్కువ అవుతవి చికాకులు తగ్గుతవి డబ్బు స్థితిలో విశేషమైన అభివృద్ధి లేకపోవచ్చు కాలగడచిన కొన్ని వారాలలో వున్నదానికన్నా కొంత తృప్తికరంగానే వుంటుంది. శ్రమ తగ్గుతుంది. స్థిమితం, సౌఖ్యం లభిస్తవి వ్యాపారోద్యోగాలలో గౌరవ, హోదాలు పెరుగుతవి శాంతి, సౌఖ్యాలు కూడా ఎక్కువ అవుతవి స్థిరాస్తి వృద్ధి ప్రయత్నాలు ఈ వారం అనుకూలించే సూచన లున్నవి వస్తు వాహనాల సౌఖ్యం లభిస్తుంది ఒక అప్తుని దాక్షిణ్యత ఖర్చు పైనపడుతవి. శుభ సంతోష కార్యాలు ప్రయత్నాలలో అనుకూల సూచనలు కనబడుతవి 16, 19 తేదీలలో దేహ సౌఖ్యం, వృథా త్రిప్పట, ఖర్చులు.

మీనం : [పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి]

గడచిన రెండు మూడు వారాలకన్నా ఈ వారం కొంత మేలుగా కనబడుతుంది డబ్బు రాబడిలో పెరుగుదల వుంటుంది తగిన ఖర్చులు కూడా ఎదురుచూస్తూ వుంటవి తీవ్ర స్వభావంగల మనుష్యులలో లావాదేవీలు పెట్టుకొనడంవల్ల మనస్సుకు కొంత అశాంతి కలుగుతుంది. కాని, పెట్టుకొన్న సంబంధాలు తెగిపోవు ఓర్పు మిమ్ములను కాపాడుతుంది వారం చివర రోజులలో కుటుంబంలోని స్త్రీల మూలకంగా త్రిప్పట, అసౌఖ్యం ఏర్పడే జూపనలు వున్నవి, చిక్కులు తగ్గించుకోడానికి ప్రయత్నించడం మంచిది వృత్తిలో కొద్ది అభివృద్ధి వస్తుంది 19 20 తేదీలలో పెద్ద ఖర్చులు, పుణ్యప్రయాణాలు.

—శ్రీ పాహారి సుబ్బరాయశాస్త్రి,
నెం 147, మింటుస్ట్రీట్, మద్రాసు—1.

కుమారి పుల్లాది సుంధరాదేవి ఇటీవల జరిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయం చరిత్రాత్మక నవలా రచన పోటీలో ఈమె రచించిన "తండ్రూరు పరనం" వెయ్యిరూపాయల ప్రథమ బహుమతి పొందింది

చిత్రజగతి

శ్రీ జంధ్యాల గౌరీనాథశాస్త్రిగారు తెలుగులో ఒక చిత్రం నిర్మించడానికి సన్నాహాలు పూర్తి చేస్తున్నారు. శ్రీ కె వి రెడ్డిగారు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు.

• • •

అజంతావారి "వయారిభామ" చిత్రం నిన్నటి నుంచి మదాసు శ్రీకృష్ణటాకీస్‌లో ప్రదర్శింపబడుతూవుంది ఇతర కేంద్రాలలో రెండవవారం ప్రదర్శన కొనసాగుతూ వుంది

• • •

మద్రాస్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి "రోహిణి" చిత్రం పూర్తి అయినట్లే. త్వరలోనే విడుదల చెయ్యబడగలదని అనుకొంటున్నారు.

"ఋణానుబంధం"

చిన్నకథ

ఎప్పటి మామూలుగా కాలేజీ నుండి లాక్కిరాగానే ఉత్తరాలు చూచే అలవాటు ప్రకారం, ఆ దినంవచ్చిన ఉపాలో ఆ రేగ గులాబీ రంగు కవరు అప్పుంటి లోకి ముందుగా నన్ను ఆకర్షించింది

"ఎక్కడనుంచి వచ్చిందా!" అని అలలా పొట్లుతెన్న ఆలోచనలు మెదడులో మేహాల్లా పరిగెడుతూ, నిర్జీవపడని భావనతో ఆలోచిస్తున్న ఆ కాస్త వ్యవధిలో ఆత్రుత అప్రయత్నంగా కవరు చింపించింది. అన్యా!

"నమస్కారము ఈ కవరు, ఈ అపరిచితాక్షరాలు చూడగానే మీకు ఆశ్చర్యం కలుగవచ్చు అనుకుంటా! అయినా, అలా కలిగించకుండా, ముందుగా ఒక్కసారి మీకు నేను ఎలా అర్థమయ్యేటట్లు వ్రాయాలో తెలియనందుకు పక్షపాతయతతో మన్నిస్తారని భావిస్తా!

"చాలామటుకు మీ రచనలు చదివా! గతించిన నెలరచనలో మీ ఆవేసంతో వెళ్ళగ్రక్కుతూ, అసూయ కొంటి ఉక్రోషాన్ని పట్టలేక ఎంత దాచుకుందామన్నా మీ భావాలలో ఈర్ష్య ప్రస్ఫుటించి, వ్యక్తపరచిన మీ రచన విధానంలో, మీ కలం చాలా ఘాటుగా ప్రవర్తించి, అజ్ఞాన అహంయాక ప్రజలను వంచన చేసుకొని చాలా అన్యాయానికి గురి అయింది

"నేటి వంచనాన్ని దుమ్మెత్తిపోసి, శ్రీనివాసరంగాహాని, ప్రవంచంమీద ఏహ్యభావం కల్గించి, జీవితంమీద అసహ్యం సృష్టించి, ప్రపంచంలో పుట్టడమే దండగని, సంసారంలో తలదూర్చుట మంత పీచశ్యం. తెలివితక్కువ మరెందులో లేదని, కొడుకునుకన్న తండ్రినే దూషించి, ఎందుకోసం బ్రతకాలి? ఎవరికోసం జీవించడం? పుట్టడం చావడం కోసమేనన్నట్లు వ్రాసిన మీ అసత్య రచనలో కల్పించి వ్యక్తపరచిన మీ ఆశయాలు, సిద్ధాంతాలు, సంస్కరణ యిదేనా? అని అడుగుతున్నా!

"ప్రపంచంమీద, స్త్రీలమీద, సంసారంమీద అంత అసహ్యం కల్గించి వాంతులు అయ్యేస్థితి మీకు కలిగినట్లయితే, యీ సమాజ జీవితం దాటించి, ఏ హిమాలయాలకో, ఏ నిర్జన ప్రదేశాలకో వయసం కట్టడం మంచిదని సంహా! లేకపోతే, ఏ పిచ్చాసుపత్రి గేటుబరకైనా వెళ్ళడం మంచిది ఆ సందర్భ ఆర్థరహిత వాతావరణాన్ని సృష్టించి, అసహ్యపు ప్రాణులు వ్రాయక పోతేనేం?

"ఇలాంటి పిచ్చిపిచ్చి ప్రాణులవ్రాసి జీవితం ఆదర్శం అనుకొని, అహాయకుల్లో చలామణీ అయి విర్రవీగడం ముందుముందు మీకూ, మీ కలానికి తీరని మచ్చఅని గ్రహించండి

ఈ ఉత్తరంద్వారా మీ తప్పులు దిద్దుకొని ఉపశమనం కల్గితేసరే! లేదా యీ తిరుగవిరుసనూహా యిస్తున్నా! సరియైనసమాధానం యివ్వండి"

మృదుల ఉత్తరం చదువుతున్నంతసేపూ మచ్చెమటలు పోసి, అసాధ్యమంటలు నెత్తికెక్కాయి దాంట్లో ప్రతీపదం నాకు సమ్మెట దెబ్బల్లాగు తగిలింది!

ఆమె నాకిధారచన యొక్క మొదలు, మధ్య, చివరంటూ ఏపాత్ర ఏవిధంగా ఎలా పరిగి ఎతనమైందో అర్థంచేసుకోకుండా, వ్యక్తిగతంగా తిట్టడంనాకు కోపం, పౌరుషం కల్గించింది, ఆమె ఉద్దేశం, ఆమె అభిప్రాయం, దౌర్జన్యం నాకు అర్థం అయి చావలేదు అయి చావ్వలేదు.

కాని ఒక విధంగా ఆమెలోని అహాయకత్వం యిప్పే గ్రహించగలిగేను. కేవలం ఒక కల్పనతో కూడినరచనను తన యథార్థం అనుకొని తిరిగి మీ పరిస్థితులు మీకు అసహ్యం కల్గిస్తే, ఏ హిమాలయాల కోవెళ్ళమని చెప్పడం అయినా యీ విషయంలో తనకేం అధికారం ఉంది? పైగా పిచ్చాసుపత్రుల - ఎంత గుండెబద్దలు! ఎంత చొరవ!!!

మరునాడు టపాలో ఆమెకు ఘాటుగానే జాబువ్రాసేను మరునిముషం లగాయిదు "మృదుల ఎవరు? ఎలా ఉంటుంది?" ఆమె మనస్తత్వం ఎటువంటిదై ఉంటుంది? అన్న ఎడతెగని ఆలోచనలు నా హృదయానికి అడ్డు తగిలాయ్!

నాల్గు రోజులు గడువకుండానే జాబు వచ్చింది. చకోర పక్షిలా పొంచియున్న నా హృదయం కలరవసరిందీ అదే నమునా గల కవరు ఇదివర కంటె ఎక్కువగా వ్రాసింది తిరుగులేని జవాబులతో, ముందు కాళ్ళకు బంధం వేసేటట్టు వంటి ప్రశ్నలతో చివరంటూ ఆమె వ్రాసే వాక్యాల్లో విప్లవం రేగి రక్తం చిందిమి చిందినట్లు ఆమెలేఖలో స్ఫురించాయి.

అజ్ఞానపు ఎండలో బీటలు వారిన నా హృదయంలో ఆమె విజ్ఞానాన్ని వర్షించి నాలో కొన్ని కొన్ని కాలేలను పూడ్చినట్టుగా నా హృదయంలోతో చల్లబడినట్టయింది.

పక్షాలు నెలలు గడచినయ్! మామూలుగా ఉత్తర ప్రత్యుత్తరాలు యథాలాపంగా జరుగుతున్నాయి విమర్శలతో బాటు కుశల ప్రశ్నలతో

మొదట యిరువురిలో రేగిన విప్లవం చల్లబడి మైత్రిగా పరిణమించింది. ఆమె వ్రాసే అక్షరాల్లో ప్రతిబింబించే ఆమె హృదయంలోని ఆశయాలు, భావాలుఎంతో మృదువుగా మార్దవంగా, సరళత్వంతోద్రాక్షి ప్రేమతో తాటికిసలాడేవి ఆఅమాయ్యా భావాలలోదాగిన ఆమె హృదయాన్ని పూర్తిగా చూడగలిగాను. కాని, నాభావానాహృదయంలోఆమెటేలేఖగులా పీవర్వన్నుగలిగి, గుండ్రపాటిని బదనంతో చిరునవ్వులు వెదజల్లే ఒక ఉరూపసుందరి అని ఓ ఊహా ప్రతిమను, నా హృదయం సృష్టించి ప్రతిష్ఠించుకొంది.

అప్పుడప్పుడూ ఆమె జాబులు ఆలస్యమవడం జరిగేది అప్పుడునాహృదయం ఎందుకో రసించి విలవిలచేది. ఆమె ఆపరిచిత వ్యక్తి అయినప్పటికీ మాజాబులమధ్య మిత్రత్వంతో నేను ఏదోతెలియని వేదన పొందటా విచ్చిపోయేది అనినాభావసంబంధం అనిపించేది

ఆమెను ప్రత్యక్షంగా చూసి, ఆ మెతో ఏవేమో మాట్లాడాలని నా హృదయం ఆరాటపడుతూ నన్ను పీక్కుతింటూండేది

ఒకరోజు ఉత్తరంలో "నిన్ను ఒకసారి చూడాలనిఉంది! వీలైతే నేనేనుకు రావలసిం" సిందని ఒక కవరు వ్రాసేను

రెండోరోజుఆక్షల్లా రిప్లయ్ వచ్చింది "నేనేనుకు రాగలను కానీ ఒక్కవిషయం మీరేమీ అనుకోనంటే ఒక్కటే కోరుతున్నా! మీరు రావద్దు నన్ను కలుసుకోవడానికి ప్రయత్నంచకండి. ఈ విధంగానే మన స్నేహం కొనసాగనివ్వండి మన కలయికవల్ల మన భావసంపత్తుల్లోని ఉత్కృష్టత చెడిపోవచ్చునేమో మనకు కేవలం ఆదాపరిచేదల్లా మన మిత్రత్వంలోని ఎవిత్రాభావం, ఉన్నతమైన భావాలని అంతేకాని నాసిరకపు ఫూతతో అస్థిరసుమలకాని అస్థిరజాల మెమసి మెమసి అయి కూచ్చుంది.

కాని ఒక విధంగా ఆమెలోని అహాయకత్వం యిప్పే గ్రహించగలిగేను. కేవలం చూచి ఆరాధించాలన్న నా కోరికను నెట్టినలో ఒక విధమైన విరసతను ఆక్రోశింపజేసింది ఆమె సమాధానం ఎంత నిర్దయగా వ్రాసింది? అనిపించింది ఆమె లోపలోని ఓదార్పు నన్ను మరింత పిచ్చివాడ్నిగా చేసింది

ఏదో నిగూఢత్వం ఆకాశంలో, నీలిరంగు చంద్రుడిలోని చల్లదనంలాగు ఆమెలో దాగి వుంది అనుకున్నా!

• • •

రెండవ తారీఖుతో ఎగ్జిక్యూటివ్ అయిపోతాయి నాన్నగారి ఉత్తరం ప్రకారం, అమ్మరమ్మన్న ప్రకారం, చెల్లాయి కోరికల ప్రకారం ఆట వస్తువులు, రికరకాల గుర్తులుకొని, ఆ వేళ సాయంకాలం మెయిల్‌కి ట్రెండ్రుకి గుర్‌లై చెప్పి బయలుదేరాను.

సైకిల్ రిక్షా గుమ్మంలో ఆగే పరికిల్లా ఎదురు తెన్నులు చూస్తున్న చెల్లాయి "అన్నయ్యా! అన్నయ్యా!" అంటూ కులుకుతూ, ఎగురుతూ దంకెక్కేసింది.

ఇంతట్లో అక్క, అమ్మ నవ్వుకొంటూ ఎదురువచ్చారు అమ్మకువంగి నమస్కరించి, అక్కని పలుకరించాను 'ఎప్పుడొచ్చావని'

'రాక తప్పుతుందటయ్యా! భారం అంతా మామీదపేస్తే!' అని అక్క ఓపెద్ద బాధ్యత వహించబోతున్నట్టుగా నన్నుగా నవ్వింది.

'ఏంటి? అంతబరువు నెత్తిమీద పెట్టారా?' అన్నాను.

'ఆ! ఏముంది! తాతయ్య వచ్చేవేళయింది చెప్తాగా' అంటూ నీళ్ళు అందించింది

నాకేం అర్థం కాలేదు, మనస్సు ఎందుకో సంగతి తెలుసుకోవాలని ఆరాటపడుతుంది.

కమ్మని పిండివంటలతో అమ్మ భోజనం వడ్డిస్తుంటే అక్కయ్య మధ్యమధ్య పట్నం విశేషాలు అడుగుతూ కవ్వించి నవ్వించింది

ఇంతట్లో తాతయ్య వచ్చారు. వచ్చీరావడంతోనే లోనినోటితో చిరునవ్వు నవ్వుతూ, "యేం రోయ్! ఏ బండికొచ్చావ్? బాగా చిక్కిపోయావే!" అన్నాడు

"యిప్పుడే మెయిల్‌కి" అంటూ అక్క చెప్పింది

'సిద్ధాంతిగా రేం చెప్పారండీ?' అంది అమ్మ తాతయ్యని.

"తేపుగ్గా ఉందట! యిద్దరు నక్షత్రాల బట్టి చిలకా గోరువంకల్లా ఉంటుందట దాంపత్యం" అని తాతయ్యబొక్కా విస్తుతూ నా వంకచూసి ముసిముసి నవ్వులు నవ్వుతూ అమ్మతో చెప్పి బట్టలు మార్చుకోవడానికి సావిట్లోకి వెళ్ళిపోయారు.

వీళ్ళ ఉపోద్ఘాతం నా కిచ్చురు కొద్దిగా అర్థమైంది "నాన్న ఎందుకు ఎగ్జిక్యూటివ్ అయినప్పటికీ మాజాబులమధ్య మిత్రత్వంతో నేను ఏదోతెలియని వేదన పొందటా విచ్చిపోయేది యీ అనినాభావసంబంధం అనిపించేది

ఆమెను ప్రత్యక్షంగా చూసి, ఆ మెతో ఏవేమో మాట్లాడాలని నా హృదయం ఆరాటపడుతూ నన్ను పీక్కుతింటూండేది

ఒకరోజు ఉత్తరంలో "నిన్ను ఒకసారి చూడాలనిఉంది! వీలైతే నేనేనుకు రావలసిం" సిందని ఒక కవరు వ్రాసేను

రెండోరోజుఆక్షల్లా రిప్లయ్ వచ్చింది "నేనేనుకు రాగలను కానీ ఒక్కవిషయం మీరేమీ అనుకోనంటే ఒక్కటే కోరుతున్నా! మీరు రావద్దు నన్ను కలుసుకోవడానికి ప్రయత్నంచకండి. ఈ విధంగానే మన స్నేహం కొనసాగనివ్వండి మన కలయికవల్ల మన భావసంపత్తుల్లోని ఉత్కృష్టత చెడిపోవచ్చునేమో మనకు కేవలం ఆదాపరిచేదల్లా మన మిత్రత్వంలోని ఎవిత్రాభావం, ఉన్నతమైన భావాలని అంతేకాని నాసిరకపు ఫూతతో అస్థిరసుమలకాని అస్థిరజాల మెమసి మెమసి అయి కూచ్చుంది.

కాని ఒక విధంగా ఆమెలోని అహాయకత్వం యిప్పే గ్రహించగలిగేను. కేవలం కండి. ....."

"ఏమిటి వదినా! మీ తమ్ముడికి పెళ్ళి కన్నుగాని, పొట్టన్నుగాని లేదుకదా!!" అంది, అల్లరి పిల్ల అని చెప్పిన రెండో అమ్మాయి మణి ఎగిహాసపూర్వకంగా.

అందరూ నవ్వేరు అంతమందిలో హేళన చేసినందుకు నేను సిగ్గుపడ పోయాను

"ఇంట్లో వల్లప్పా రెండుకురూ? తీవెయ్," అంటూ తాతయ్య కోడి సలహా యిచ్చేటప్పటికి వాళ్ళ పొట్టలుబాట కిగ్గింది అలాగే ఇంగ్లీషుపేపరు ఉతగా చేతులోకి తీసుకొని చదువుతున్నట్టు భావంలోకి చూస్తూ ఉండిపోయాను అవమానంతో.

"ఏమండీ బావగారూ" ఎ బి. నుండి మొదలెట్టిన చదువు బి ఎ కొచ్చే టప్పటికి పేపరుకూడా. తలక్రిందులపెట్టి చదువుతారండీ?" అంటూ మళ్ళీ ఆ అల్లరిపిల్ల చలక్తిగా అనే సరికి చక్కున చరిచినట్టయింది

సిగ్గుపడిపోయా ఏదో దక్కివేదిలా పేపరు ముఖానికి అడ్డుపెట్టుకొని సరధ్యాహ్నంగా బాదపడుతున్న నేను పేపరు త్రిప్పి ఉండడం చూసుకొనేసరికి యీసారి అవమానపాత్రి పూర్తిగా నిండిన ట్టయింది

"అప్పుడే మొదలెట్టావ్ అల్లరి!! కాసేపు నోరుమూసుక్కూర్చోలేవు!" అంది వాళ్ళమ్మ గారు నొచ్చుకుంటూ, నేనెక్కడ బాధపడతా నేమోనని.

నా పరధ్యానానికి, తెలివి తక్కువతనంకి వాళ్ళు అసహ్యించుకొని ఉంటా రనుకున్నాను నిజంగా అసహ్యించు కోవడం ఒకందుకు మంచిదనుకున్నా. ఎందుకేకంటే యీ సంబంధంతప్పిపోతే మృదులనితప్పక కలుసుకోవచ్చు. ఆమెనే పెళ్ళాడవచ్చు అనుకొని భగవంతుడికి మ్రొక్కాను ఎలాగయినా చెడిపోవడమే మంచిదని.

"ఏ ఇష్టం వచ్చిన సినిమాలో ఒక పాట పాడమ్మా!" అంది అక్కయ్య. వాళ్ళ నవ్వుల్లో నేను సిగ్గుపడిపోతున్నానని గ్రహించి నవ్వులు కట్టిపడాన్కున్నాను

"అమ్మాయ్! మణీ! ఏ హార్మోనియమ్ ఇవ్వమ్మ మృదూ అక్కయ్యకి" అన్నారు వాళ్ళ నాన్నగారు

"మృదూ అక్కయ్య !!" అన్న మాటలు నా చెవికి పోకటంతోనే అప్పటి వరకూ మబ్బులుపట్టిన ఆకాశంలావున్న నా లకి వరవశము కెంది తన ఆదరోషపు మనస్సులో ఏదోఒక తీగ మెరవులా మెరిసింది.

మృదూ అని ముద్దుగా కత్తిరించి పిలిచిన ఆమె పూర్తిపేరు ఏమై వుంటుంది? నిజంగా ఈమె నేను ఆశించిన 'మృదుల' అయివుంటుందా? అంత అదృష్టమా? అనుకొన్నాను.

నా ఊహా సుందరినిబోలు ఆమృదూ "నీ వెవరో నీకు తెలుసా మనసా!" అని పాట మొదలెట్టింది నా హృదయ. తంత్రులు కూడా కృతికరిసి ఆమెతో పాడాయి.

నా మనస్సులో ఆత్రుత "నీవరాలు తెలుసుకో మనసా" అంటూ తత్వోపదేశం చేసింది పాట అయింది కండ్లతోనే మెరవులా నన్ని తల దించేసుకుంది ఆమె.

నా అభిప్రాయం తెలుసుకోవటంతోనే నాన్న, తాతయ్య లేచారు. ప్రక్కకి పిలిచి "ఏం నీకు తీసిపోతుందిట్రా!" అన్నారు తాతయ్య.

"పేరేంటి?" అన్నా!

"మృదులావతి" కదండీ అన్నారు నాన్నగారు సంతోషిస్తూ తాతయ్యతో.

"ఆ! మరే" అన్నారు తాతయ్య.

మనస్సు కొంచెం స్థిమితం అయిందికానీ చివర 'వతి' అని వచ్చింది ఏమో పంచే హంగావుంది అయినా ఇలాంటి పేరుగల వారు యింకా లేరా? అని మళ్ళీ వెంటనే సంతోషించింది మనస్సు.

ఏదిపేరు అడిగాను. "మృదుల" అన్నిన అడ్రెసు సమానంగా తూగింది.

దానితో నా మనస్సు ప్రణయ సామ్రాజ్య దర్బారులో రాజసింహాసనము అధిష్ఠించినట్లు ఉప్పొంగింది అప్రయత్నంగా ఆధరంమీద చిరునవ్వు మెదిలింది

"యేంరా! నవ్వించికదూ!" అంటూ తాతయ్య అన్నారు

"మీకు నవ్వడం నాకు నవ్వడం కాదా తాతయ్యా" అన్నా! "మీ మాటకు ఎప్పుడైనా ఎదురు చెప్పడం వుందా?" అన్నట్టుగా.

"నచ్చడమేంట్రా! దేనికైనా బుద్ధిమంతుడు ఈశ్వర సంకల్పంవుందారి మొత్తం మీద అదృష్టవంతుడివేరా!! అన్నివిధాల కలిసొచ్చిన సంబంధం!" అంటూ తాతయ్య తృప్తిగా నవ్వేరు

వచ్చే నెలలోనే నిర్ణయించిన మా పెండ్లికి స్నేహితులందర్నీ ఆహ్వానించాను విందులు, వినోదాలు, కులాసా, దిలాసాలతో ఎంతో మనంగా జరిగిపోయింది పెళ్ళి.

చల్లటి వెన్నెట్లోంచి నైట్‌క్వీన్స్ గుప్పే న దేశాలు, తోటలోంచి పిల్ల వాయువులు తెచ్చే పంపెగల మందమారుతం ఆహ్లాదిస్తూ, ఆమరించిన పాన్పుపై నిద్రమించాను.

ఎదురుగా మన్ను అద్దంలో ఒ గులాబీ మునీ ముని నవ్వులు నవ్వుతూ, నా ప్రతిబింబాన్ని తిలకిస్తూ నాలో చల్లదనపు కాంతు లకి పరవశము కెంది తన ఆదరోషపు రోజారేకులు విప్పార్చి తీక్షణంగా చూస్తుంది.

నా రోజామ్యుడు, ముహంలోకి చూడ్డానికి సిగ్గుపడుతున్నదని గ్రహించి, ఆ వాసనల గులాబీని మృదువుగా చేతుల్లోకి తీసుకున్నా!

నవ్వుతూ "మన కలయికవల్ల మనభావ సంపత్తుల్లోని, ఉత్కృష్ట